




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
అక్టోబర్ 21, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# గ్రూప్-1 మెయిన్స్‌పై పట్టువీడని సర్కారు

**వాయిదా కోసం అభ్యర్థులు,నిరుద్యోగుల డిమాండ్.. పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం**

- తమకు అన్యాయం జరుగుతుందంటూ మళ్లీ రోడ్డెక్కిన అభ్యర్థులు
- అభ్యర్థులకు బాసటగా ప్రతిపక్షాలు.. వాయిదా వేస్తే నష్టమేంటనే ప్రశ్నలు
- అన్యాయం జరగకపోతే ఆందోళనలను ఎందుకు అణచివేస్తున్నారన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- భేషజాలకు పోకుండా వాయిదా వేయాలని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ డిమాండ్
- ఎవరికి నష్టం జరగదని టీపీసీసీ చీఫ్‌గా భరోసా ఇస్తున్నానన్న మహేశ్‌గౌడ్
- పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసిన టీజీపీఎస్సీ
- పరీక్షల వాయిదాపై పిటిషన్‌ను నేడు విచారించనున్న సుప్రీంకోర్టు



హైదరాబాద్: .. గ్రూప్%-%1 మెయిన్స్ పరీక్షల విషయంలో ఇరుపక్షాలు పట్టువీడని పరిస్థితి. పరీక్షలను వాయిదా వేయాల్సిందేనంటూ నిరుద్యోగులు, అభ్యర్థులు ఓ వైపు ఆందోళనలను కొనసాగిస్తుండగానే.. మరోవైపు పరీక్షల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసేసింది. జీవో 29 కారణంగా రిజర్వ్‌డ్ కేటగిరీల వారికి నష్టం జరుగుతుందని అభ్యర్థులు మొత్తుకుంటుంటే.. అలాంటిదేమీ లేదంటూ ప్రభుత్వం ముందుకెళుతోంది. ఎట్టి పరిస్థితుల్లో పరీక్షలు వాయిదా వేయాల్సిందేనంటూ ఆదివారం నిరుద్యోగులు, అభ్యర్థులు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ చౌరస్తాలో బైఠాయించినా..




## సమీక్షలు పూర్తి.. నిర్ణయమే తరువాయి

**జీవో 317పై సీఎంకు తుది నివేదిక ఇచ్చిన మంత్రివర్గ ఉపసంఘం**

**స్థానికత ఆధారంగా ఉద్యోగుల కేటాయింపుపై కీలక సూచనలు**

**స్పౌజ్, మ్యూచువల్, అనారోగ్య సమస్యల కేటగిరీ దరఖాస్తులకు త్వరలో మోక్షం!**














# ఆర్యవైశ్యులు ఉన్నతంగా జీవిస్తారు:ఎంపీ ఈటెల









మేడ్చల్ జిల్లా ప్రతినిధి,వార్త మిర్రర్,అక్టోబర్ 20:ఆర్యవైశ్యులు ఉన్నతంగా జీవిస్తారని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కొనియాడారు.ఆదివారం కీసర లోని కేబీఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్యులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని,వారు ఆదర్శంగా ఉంటూ ఇతరులకు మేలు చేస్తారని ఆయన అన్నారు.కులవృత్తిని నమ్ముకుని గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్న కొన్ని ఆర్యవైశ్య కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయని వారిని గుర్తించి ఆర్థిక సాయం చేయాలని సూచించారు.మానవిసేవే మాధవసేవ అన్నట్టుగా వైశ్య కుటుంబాలు విరాళాలు ఇస్తుంటారని కొనియాడారు.ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆర్యవైశ్యులకు సంఘాలు చేదోడుగా ఉంటూ ఆదుకుంటే వారి పిల్లల చదువులకు,భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ వైశ్యుల సహాయ సహకారాలతోనే ప్రతి గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని,వైశ్యులతోనే తాము అభివృద్ధి బాటలోకి వచ్చామని,మల్లారెడ్డి గార్డెన్స్ లో వారి ఆర్థిక సాయం ఎంతో ఉందన్నారు. ఆర్యవైశ్యులంతా ఐక్యంగా ఉంటూ రాజకీయాల్లోకి సైతం రాణించాలని కోరారు.మేడ్చల్ జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాలు భవిష్యత్తులో 14 నియోజకవర్గాలుగా మారనున్నాయని,గ్రేటర్ హైదరాబాదులోని 150 డివిజన్లు 400 డివిజన్లుగా ఏర్పడనున్నాయని,కార్పొరేటర్లు,మేయర్లు, ఎమ్మెల్యేలు,మంత్రులు అయ్యే అవకాశం కల్పించుకోవాలని సూచించారు.ఆర్యవైశ్యులతో తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్నారు.రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా మాట్లాడుతూ ఉన్నతంగా జీవిస్తూ అన్ని రంగాల్లో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు.సంఘాల ఏర్పాటుతో వైశ్యులంతా ఏకతాటిపైకి రావాలని మాజీ రాజ్యసభ సభ్యులు గిరీష్ కుమార్ సంఘీ గుప్తా అన్నారు.మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిందని,సంఘం తరపున సుమారు 30 లక్షల రూపాయలు విరాళాలు అందజేసినట్లు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా తెలిపారు.మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్ష కార్యదర్శులు బెల్డి రమేష్ గుప్తా,బచ్చు నగేష్ గుప్తాలు మాట్లాడుతూ జిల్లాలోని ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేతి రాముల గుప్తా,రేణిగుంట్ల గణేష్ గుప్తా,చింతల రవికుమార్ గుప్తా,ఉప్పల శారద గుప్తా,అర్థం లక్ష్మయ్య గుప్తా,బచ్చు విలాస్ గుప్తా,కొండే మల్లికార్జున గుప్తా,ఇరుకుల రామకృష్ణా గుప్తా,అగిర్ వెంకటేష్ గుప్తా,తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా,గంప శ్రీనివాస్ గుప్తా,పసుపునూరి హరినాథ్ గుప్తా,గన్ను తిరుపతయ్య గుప్తా,తాడేపల్లి వెంకటేశం గుప్తా,చందా నాగభూషణం గుప్తా,పెద్ది నాగరాజు గుప్తా,కటకం శివకుమార్ గుప్తా,చింతా బాలయ్య గుప్తా,సముద్రాల హరినాథ్ గుప్తా,బల్లి శ్రీనివాస్ గుప్తా,సముద్రాల నవీన్ గుప్త,బల్లి శ్రీధర్ గుప్తా,జిల్లాలోని వివిధ మండలాల ఆర్యవైశ్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, ప్రతినిధులు,నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధ్వానంగా మారిన రోడ్డుతో కాలనీల ప్రజలకు ఇబ్బందులు

**మేయర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో తక్షణమే రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని హామీ**

**బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నవారు మల్లారెడ్డి**





బాలాపూర్, వార్త మిర్రర్ : అల్మాస్ గూడ గ్రామం (24 డివిజన్ )మరియు 26 వ డివిజన్ పరిధి లోని విశాఖ నగర్ నుండి శివాలయం వరకు వెళ్లే ప్రధాన రహదారి అద్వానంగా తయారైందనీ బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి తెలిపారు. దాదాపు రెండున్నర సంవత్సరం క్రితం వాటర్ పైప్లైన్ నిర్మాణం కోసం రోడ్డు తవ్వి వదిలేయడం తో స్థానికంగా కాలనీల ప్రజలు,అల్మాస్ గూడ నుండి గుర్రం గూడ, బి ఎన్ రెడ్డి నగర్ వెళ్లే వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు . రోడ్ అస్తవ్యస్తంగా ఉందని ఈ విషయం స్థానిక కార్పొరేటర్ల దృష్టికి తీసుకెళ్లి నా పట్టించు కోవటం లేదని ఆయా కాలనీల ప్రజలు వాపోతున్నారనీ తెలిపారు. ఆదివారం ఆయా కాలనీ ల అసోసియేషన్ సభ్యులతో కలసి అద్వానంగా ఉన్న రోడ్ ను పరిశీలించటం అనంతరం ఈ విషయాన్ని స్థానిక మేయర్ చిగిరింత పారిజాత నరసింహ్మారెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లినట్టు నవారు మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత రోడ్ కాంట్రాక్టర్ ని పిలిపించి వెంటనే రోడ్ ను బాగు చేయిస్తామని మేయర్ హామీ ఇచ్చారన్నారు.

# ఫోర్ బ్రదర్స్ కోసమే ఫ్యూచర్‌సిటీ

(మొదటి పేజీ తరువాయి)

వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోర్త్‌సిటీ, ఫ్యూచర్ సిటీ అని చెప్పుకొని రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసి దండుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బొంగ్లూర్ సమీపంలో ఆదివారం నిర్వహించిన అలయ్‌బలయ్ (దసరా సమ్మేళనం) కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్మా సిటీని రద్దు చేస్తే రైతుల నుంచి తీసుకున్న భూములు తిరిగివ్వాలని డిమాండ్ చేశారు. త్వరలోనే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి ఫార్మాలో భూములు కోల్పోయిన 9 గ్రామాల్లో పర్యటించి రేవంత్‌రెడ్డి చేస్తున్న మోసాలను ప్రజలకు విడమరిచి చెబుతామన్నారు. పండుగలన్నీ కల తప్పాయి: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బతుకమ్మ పండుగకు చీరలు లేవని, దసరా పండుగ కళ తప్పిందని, వినాయక చవితి కూడా పండుగలా లేదని కేటీఆర్ దుయ్యబట్టారు. ప్రభుత్వంలోకి రాక ముందు రేవంత్‌రెడ్డి మూడు పంటలకు రైతుబంధు ఇస్తానని చెప్పాడని, అయితే, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల మాత్రం ఖరీఫ్‌కు పైసలు లేవని చెప్పడం హాస్యాస్పదమన్నారు. బీఆర్‌ఎస్ అంటేనే భారత రైతు సమితి అని అభివర్ణించారు. చిట్టినాయుడు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టడంతోనే సరిపోయిందని ఎద్దేవా చేశారు.కార్యక్రమంలో మాజీ మంత్రి సబితారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో 40 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసినట్టు జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో పెట్టిన పోస్టుపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రుణమాఫీ చేసినట్టు ఇచ్చిన ప్రకటనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించిన చిత్రాన్ని వాడిన రీతిలోనే రుణమాఫీ జరిగిన రైతుల లెక్క విషయంలోనూ ముఖ్యమంత్రి ఏఐ టెక్నిక్ వాడారంటూ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పేర్కొన్న 40 లక్షల మంది రైతులు అనే సంఖ్య ఏఐ (ఎనుముల ఇంటెలిజెన్స్)తో రేవంత్‌రెడ్డి రూపొందించిందేనని ఎద్దేవా చేశారు. మలేషియా తెలంగాణ అసోసియేషన్ ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించే దశాబ్ది ఉత్సవాలకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆ అసోసియేషన్ ఆహ్వానించింది. నవంబర్ 9వ తేదీన మలేయాలోని కౌలాలంపూర్‌లో జరిగే ఈ ఉత్సవాలకు అక్కడి తెలంగాణవాసులు పెద్దఎత్తున హాజరవుతారని తెలిపింది. కేటీఆర్‌ను ఆయన నివాసంలో మలేయా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతి, మాజీఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కలిసింది.

# ఇదేమి రాజ్యం బాబూ?

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ను కాపాడలేకపోతున్నారు. మహిళలు, బాలికలకు రక్షణ కూడా ఇవ్వలేకుపోతున్నారు. ఇదేమి రాజ్యం చంద్రబాబూ? రోజూ ఏదోచోట హత్యాచారాలు, హత్యలు, వేధింపులు సర్వసాధారణమైపోయాయి. బద్వేలులో కాలేజీ విద్యార్థినిపై పెట్రోలు పోసి నిప్పు అంటించి ప్రాణాలు తీసిన ఘటన అత్యంత హేయం, దుర్మార్గం. బాధిత కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నా. ఈ ఘటన వెనుక రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వ్యవస్థల వైఫల్యం కూడా ఉంది. ఒక పాలకుడు ఉన్నాడంటే ప్రజలు ధైర్యంగా ఉండాల్సిందిపోయి నిరంతరం భయపడే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు. వైఎస్సార్‌సీపీ మీద కక్షకొద్దీ మా పథకాలను, కార్యక్రమాలను ఎత్తివేస్తూ రాష్ట్రం, ప్రజలమీద చంద్రబాబు కక్ష సాధిస్తున్నారు

ఇది అన్యాయం కాదా? వైఎస్సార్‌సీపీ హయాంలో మహిళలు, బాలికల భద్రతకు పూర్తి భరోసానిస్తూ తీసుకొచ్చిన విప్లవాత్మక 'దిశ' కార్యక్రమాన్ని ఉద్దేశపూర్వకంగా నీరుగార్చడం దీనికి నిదర్శనం కాదా? తద్వారా మహిళల భద్రతను ప్రశ్నార్థకం చేసిన మాట వాస్తవం కాదా? 'దిశ' యాప్‌లో ఎస్‌ఓఎస్ బటన్ నొక్కినా, చేతిలో ఉన్న ఫోన్‌ను ఐదుసార్లు అటూ ఇటూ ఊపినా వెంటనే కమాండ్ కంట్రోల్ రూమ్‌కు, అక్కడ నుంచి దగ్గర్లో ఉన్న పోలీసులకు సమాచారం వెళ్తుంది. వెంటనే పోలీసులు వారికి ఫోన్ చేస్తారు.ఫోన్ ఎత్తకపోయినా లేదా ఆపదలో ఉన్నట్లు ఫోన్లో చెప్పినా ఘటనాస్థలానికి నిమిషాల్లో చేరుకుని రక్షణ కల్పించే పటిష్ట వ్యవస్థను మీరు (చంద్రబాబు) ఉద్దేశపూర్వకంగా నీరుగార్చలేదా? 'దిశ' ప్రారంభం నుంచి 31,607 మంది మహిళలు, బాలికలు రక్షణ పొందితే దాన్ని ఎందుకు దెబ్బతీశారు చంద్రబాబూ? 1.56 కోట్ల మంది డౌన్‌లోడ్ చేసుకుని భరోసా పొందుతున్న 'దిశ'పై రాజకీయ కక్ష ఎందుకు? దిశ కార్యక్రమాన్ని బలోపేతం చేయడానికి ప్రత్యేకంగా 13 పోక్సో కోర్టులు, 12 మహిళా కోర్టులు, ఫోరెన్సిక్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశాం. ప్రత్యేకంగా ప్రతి జిల్లాలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించాం. 900 బైక్‌లు, 163 బొలేరో వాహనాలను 'దిశ' కార్యక్రమం కోసమే పోలీసులకు అందించి పెట్రోలింగ్‌ను పటిష్ట పరిచాం. 18 'దిశ' పోలీస్‌స్టేషన్లను నెలకొల్పి 18 క్రైమ్ మేనేజ్‌మెంట్ వాహనాలను సమకూర్చాం. వీటిని పోలీస్ కమాండ్ కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం చేశాం. మా హయాంలో శాంతి భద్రతలపై నేను నిర్వహించిన సమీక్షల్లో 'దిశ' కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం. దీంతో పోలీసులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండేవారు. వీటన్నింటినీ నిర్వీర్యంచేసి ఏం సాధించాలనుకుంటున్నారు చంద్రబాబూ? ఇవాళ మీరు చేస్తున్నదల్లా మహిళల రక్షణ, సాధికారత కోసం అమలవుతున్న కార్యక్రమాలను, స్కీమ్‌లను ఎత్తివేయడం! ఇసుక, లిక్కర్ లాంటి స్కామ్‌లకు పాల్పడుతూ పేకాట క్లబ్బులు నిర్వహించడం! పోలీసు వ్యవస్థ కూడా అధికారపార్టీ అడుగులకు మడుగులొత్తుతూ ప్రతిపక్షంపై తప్పుడు కేసులు బనాయిస్తూ వేధింపులకు దిగడమే పనిగా పెట్టుకుంది. మహిళలు, బాలికలు, చిన్నారుల రక్షణ బాధ్యతలను విస్మరించింది.

## ఇందిరమ్మ ఇళ్ల అర్హులను తేల్చనున్న యాప్

దానినే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి వినియోగించనున్నారు. అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు చొప్పున మంజూరు చేసి రాష్ట్రవ్యాప్తంగా 4.16 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటిదశలో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతేడాది చివరలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా ఇప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించే కార్యక్రమం చేపట్టబోతున్నారు. దీనికి సంబంధించి దసరా ముందు రోజు ఇందిరమ్మ కమిటీ మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. గ్రామ, పట్టణ స్థాయి కమిటీలను త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీ సభ్యులు ఇందిరమ్మ పథకానికి అర్హులను తేల్చటంలో కీలకంగా వ్యవహరించాల్సి ఉంది. ఇందులో ఈ కమిటీ సభ్యుల కంటే.. ఓ యాప్ మరింత క్రియాశీలంగా వ్యవహరించబోతోంది.

# తెలంగాణ ఉద్యమకారుల సంఘం పాదయాత్రకు మద్దతు తెలిపిన టీఆర్ఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మరిపల్లి నారాయణ

**ఉద్యమకారులకు తక్షణమే 250 గజాల స్థలం కేటాయించాలి ? పెద్దింటి రాజు**

**ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి?మతులపురం శేఖర్**

అదిలాబాద్, అక్టోబర్ 20(వార్త మిర్రర్): అదిలాబాద్ పట్టణం కొమరం భీం చౌరస్తాలో ఉన్న అమరవీరుల స్థూపం నుంచి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ వరకు పాదయాత్ర చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం అధ్వర్యంలో కొనసాగుతున్న పాదయాత్ర ముఖ్యమైన డిమాండ్ లైనా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా పనిచేసిన ఉద్యమకారులను గుర్తించి 250 గజాల స్థలం కేటాయించాలి, పెన్షన్ సౌకర్యం కల్పించాలి, ఇతరత్రా సదుపాయాలు కల్పించాలని ఏవిదంగా నైతే జార?ండ్ రాష్ట్ర ఏర్పడిన తరువాత ఉద్యమకారుల కోసం కమీషన్ ను ఏర్పాటు చేసి అనేక సౌకర్యాలు కల్పించినట్లు తెలంగాణ ఉద్యమకారులకు కూడా కల్పించాలని కోరుతూ పాదయాత్ర ప్రారంభించిన నేపథ్యంలో ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న ఇచ్చిన సమాచారం మేరకు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర యూత్ సంయుక్త కార్యదర్శి పెద్దింటి రాజు, జిల్లా అధ్యక్షులు మరిపల్లి నారాయణ, మండల యూత్ అధ్యక్షులు మతులపురం శేఖర్ మద్దతు తెలియజేస్తూ తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర



అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం,పండుగల సాయన్న సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు కృష్ణ కు శాలువాతో సన్మానించడం జరిగింది. పాదయాత్రలో పాల్గొన్న వారిలో సీనియర్ ఉద్యమకారులు ఇస్లామొద్దీన్, జగిత్యాల జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు గంగాధర్, మహబూబ్నగర్ కళాకారుల సంఘం అధ్యక్షులు బాల్ చందర్, నరేష్, శ్రీనివాస్, వెంకటయ్య, రాములు, అశోక్ తదితరులు హాజరయ్యారు.

# ముదిరాజులు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలి

లికుషాయిగూడలో ఘనంగా అలాయ్- బలాయ్ కాప్రా,వార్త మిర్రర్,అక్టోబర్ 20:తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మరింత ఎదగాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు పేర్కొన్నారు.దసరా పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని కుషాయిగూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చక్రిపురంలోని సిరి గార్డెన్ లో నిర్వహించిన అలాయ్- బలాయ్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ముదిరాజుల సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి తాము ఎల్లవేళలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ముదిరాజుల ఐక్యతే వారిని అభివృద్ధి దిశగా నడిపిస్తుందని వారు స్పష్టం చేశారు.ముదిరాజుల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి తమ వంతు సాయం చేస్తామన్నారు. అయితే స్థలాలు ఉంటే భవన నిర్మాణానికి నిధులను అందజేస్తామని వెల్లడించారు.ముదిరాజ్ విద్యార్థుల విద్య,వైద్యం తదితర సౌకర్యాల కల్పనలో ముందుంటామన్నారు.ఈ సందర్భంగా మన ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకుడు నీలం మధు ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షులు పండుగ బాలు ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కృపాసాగర్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోర రవికాంత్ ముదిరాజ్, తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వర్గంలో ఉన్న ముదిరాజులను బిసి-డి నుంచి బిసి ఏ గ్రూపులోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలన్నీ ముదిరాజులను విస్మరించాయని, రాజకీయంగా ఎలాంటి అవకాశం కల్పించలేదన్నారు. రాజ్యాధికారం కోసం ముదిరాజులు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజుల సంక్షేమానికి సమస్యల పరిష్కారం కృషి చేయాలని కోరారు.



ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ప్రతినిధులు కీసర గుట్టలో రెండు ఎకరాల భూమిని, శాశ్వత భవన నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులను ఇవ్వాలని, తమ విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.గత మూడేళ్లుగా అలాయి బలాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కుషాయిగూడ ముదిరాజ్ సంఘాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,ముదిరాజ్ సంఘం నాయకులు గణేష్ ముదిరాజ్,నగేష్ ముదిరాజ్, విజయ్ ముదిరాజ్,కుషాయిగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పిట్టల నాగరాజు ముదిరాజ్, గడ్డల పాండు ముదిరాజ్, ప్రేమ్ ముదిరాజ్ , శేఖర్ ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# రైతు బందును వెంటనే మంజూరు చేయాలి

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తిరుమలేష్**

రాజాపేట, అక్టోబర్20(వార్త మిర్రర్):యాదాద్రి భువనగిరి జిల్లారాజాపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కటి నెరవేర్చకుండా ఈ రాష్ట్ర ప్రజలను ఇబ్బందులను గురి చేస్తున్నది ఇందులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ కార్యవర్గ అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పిలుపులో భాగంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి ఆదేశానుసారం రాజపేటలో గాంధీ చౌదరిస్తా దగ్గర ధర్నా కార్యక్రమం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తిరుమలేష్ మాట్లాడుతూ రైతులకు వానాకాలం సంబంధించిన పెట్టుబడి సాయం రైతు బందును వెంటనే మంజూరి చేయాలని వారి ఖాతాలో డబ్బులు వేయాలని డిమాండ్ చేయడం జరిగినది. రైతులకు నాణ్యమైన కరెంటు, సబ్సిడీ విత్తనాలు రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని ఆయన తెలపడం జరిగినది. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదని ఆయన హితువు పలికారు.ఈ కార్యక్రమంలో



చామకూర గోపాల్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, చింతలపూరి భాస్కర్ రెడ్డి, బేడిద వీరేశం, కాకల ఉపేందర్, తిరుపతి రెడ్డి, పల్లె సంతోష్, గుంటి కృష్ణ, లక్ష్మణ్ నాయక్, దేవ్లా నాయక్, కరీం, పుల్లయ్య, గుర్రం నరసింహులు, రామిండ్ల నరేందర్ ,బిల్ల కుదురు రాజు, కార్తీక్, నేరోళ్ల మల్లేష్, బాలరాజు, చెరుకు కనకయ్య, గుర్రం బాబు, గొల్లల రవి, భగత్ సింగ్ పాండరి, తాడూరి రవి, తుంగ అక్షయ్, గంధ మల్ల సురేష్, వరిమడ్ల బాలకృష్ణ, పాల్గొన్నారు.

# రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ పార్టీని వదిలేది లేదు.

**నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**సింగల్ రెండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 20భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు రైతులను, ప్రజలను వివిధ రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రైతులకు లబ్ధిదారులందరికీ రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, నిధులు విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. తనంతరం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ రహదారి వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గుణగోని వెంకటేష్ యాదవ్, మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు తూర్పునూరి నరసింహ గౌడ్, నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చిన్నం బాలరాజు,




మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, బిఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, తాడూరు పరమేష్, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, రమణ గోని రఘు ,దుబ్బాక ఆకాష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ విజయ్ కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు..

# పత్తా లేని రైతు బంధు. రైతు భరోసా పేరుతో రైతులను నిండా ముంచిన రేవంత్ సర్కార్ ...మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్

కల్వకుర్తి. కడ్తాల్ అక్టోబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:-తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నది ఎనుమల రేవంత్ రెడ్డి కాదని ఆయన ఆరు గ్యారెంటీల ఎగవేత రేవంత్ రెడ్డి అని కడ్తాల్ మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు.అమలు కానీ అడ్డగోలు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసి దొంగచాటున అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రజలు పడుతున్న కష్టాలను కళ్లారా చూసుకుంటూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇచ్చిన పిలుపు మేరకు కడ్తాల్ మండల కేంద్రంలో రైతు మహాధర్నా కార్యక్రమంలో తో పాటు రైతులతో మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ సర్కారు పై నిప్పులు చెరిగారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రెండు పంటలు కాదు మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలన్న రేవంత్ ఇవాళ రాష్ట్రానికి ఆయన్నే ముఖ్యమంత్రి ఉండికూడా ఒక్క పంటకు కూడా రైతుబంధు ఇవ్వలేని దుస్థితి పాలనను కొనసాగిస్తున్నారని ఫైరయ్యారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఏ ఒక్క వర్గాన్ని కూడా న్యాయం చేయలేకపోతున్నాడని అన్నారు.రైతులకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కేసి గుడ్డి ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ సర్కార్ పనితీరును రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని ఈ రేవంత్ సర్కార్ కి సరైన సమయంలో సరైన బుద్ధి చెప్తారని



హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ రైతు కోఆర్డినేటర్ వీరయ్య సర్పంచులు లక్ష్మి నరసింహారెడ్డి తులసి రామ్ నాయక్ హరిచంద్ నాయక్ కృష్ణయ్య నరసింహ గౌడ్ డైరెక్టర్ వెంకటేష్ మాజీ ఎంపీటీసీలు మంజుల చంద్రమౌళి రైతు సమితి సభ్యులు నరసింహ నాయకులు సిహెచ్ మహేష్, హెచ్ఆర్ మహేష్ పాండు శ్రీను బాబా కృష్ణ అంజి సాబీర్ వెంకటేష్ జగన్ యాదవ్ యాదయ్య మహేష్ శ్రీకాంత్ ప్రశాంత్ అంజి శ్రీశైలం భాస్కర్ సుమన్ రాజు చందర్ సాయి భీమన్ శ్రీను వెంకటయ్య ఇర్షాద్ జగన్ లక్ష్మయ్య గోపాల్ బిక్షపతి దేవుల చంద్రయ్య మల్లేష్ సక్రు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా ఎగవేతపై బిఆర్ఎస్ పార్టీ నిరసన భువనగిరి పట్టణ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ మండల పట్టణ శాఖ జనగాం పాండు, ఏ.వి కిరణ్ కుమార్ గార్ల ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రం లో రైతు భరోసా వాన కాలం పంట ఎకరానికి రూ 15.000 ఇవ్వాలి రాస్తారోకో చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొల్పుల అమరేందర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు సింగల్ వెండో చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీపీ అతికం లక్ష్మి నారాయణ గౌడ్ మాజీ సింగల్ వెండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి బిఆర్ఎస్ మండల పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి లు నీల ఓంప్రకాష్ గౌడ్ రచ్చ శ్రీనివాస్ రెడ్డి కుషంగల రాజు పుట్ట వీరేష్ యాదవ్ బిఆర్ఎస్ మహిళా జిల్లా నాయకులు సిద్దుల పద్మ పట్టణ మహిళా అధ్యక్షులు రత్నపురం పద్మ కాటేకే జంగయ్య యాదవ్ కడమంచి ప్రభాకర్ నోముల మహేందర్ రెడ్డి కంకల కిష్టయ్య ఎల్లంల బాల్లమల్లేష్ యాదవ్ సింగిరెడ్డి నర్సిరెడ్డి హనుమాగంటి వెంకటేష్ ముల్లె నాగేంద్ర బాబు పోలె ప్రవీణ్ భాస్కర్ నాయక్ రాసాల మల్లేష్ యాదవ్ తుమ్మల పాండు ఎం.డి ఇక్బల్ చౌదరి శివ తదితరులు పాల్గొన్నారు నాగారం సూరజ్ పాండు సత్యనారాయణ జనగాం మహేష్ సామల చంద్ తోటకూరి సురేష్ ఎనబోయిన సత్యనారాయణ నాగేలి రమేష్ గౌడ్ ఈర్ల కిష్ణ సూర్పంగా సుభాష్ నువ్వుల సుధాకర్ మరియు బిఆర్ఎస్ అభిమానులు పాల్గొన్నారు



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ద్యాప నిఖిల్ రెడ్డి

కల్వకుర్తి.ఊర్కొండ అక్టోబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండల పరిధిలోని ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట ఎల్లమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల ధర్మేందర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న పేద ప్రజల జన నేత,మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు ద్యాప నిఖిల్ రెడ్డి యువసేన" పేరిట అంత్యక్రియలకు రూ "5000 రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.ఈ నగదును గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువసేన సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల ధర్మేందర్ రెడ్డి మరియు వార్డు సభ్యులు శ్రీశైలం యాదవ్, మరియు కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య యాదవ్,బచ్చి రెడ్డి,వడ్డె నరసింహ,ఆలకుంట రాం చంద్రయ్య,దారా రాజు,లవ కుశ యాదవ్,వెంకటేష్ యాదవ్,బి గణేష్ మరియు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంఠం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# సాయి నగర్ కాలనీ అధ్యక్షుడుగా సారా వినోద్

కాప్రా,వార్త మిర్రర్,అక్టోబర్ 20:చర్లపల్లి డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా సారా వినోద్ ముదిరాజ్, సింగిరెడ్డి శ్రీధర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సాయి నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలను నిర్వహించారు.ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కాలనీ సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు.ప్రధాన సమస్యలపై దృష్టి సారిస్తామని రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తదితర సమస్యల పరిష్కారానికి పాటుపడతామన్నారు.తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు.



# అన్నని నరికి చంపిన తమ్ముడు

వార్త మిర్రర్, మల్లాపూర్ అక్టోబర్ 20 :

మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామం లో ఆదివారం రోజు మధ్యాహ్నం సమయంలో గ్రామ శివారులోని గోదావరి బ్రిడ్జి వద్ద పల్లెపు సాయిలు 34 సంవత్సరములు కులం వడ్డెర అను వ్యక్తి తన తమ్ముడు చందు 32 సంవత్సరాలు అను ఆతడు తన ఇంటి వద్ద భూమి విషయంలో గత కొన్ని సంవత్సరముల నుండి గొడవ పడుతూ గతంలో వీరిద్దరూ కొట్టుకొనగా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు జరిగినాయి. అటు పాత గొడవలు మనసులో పెట్టుకొని పల్లెపు సాయిలు ను తన తమ్ముడు చందు తల్వారితో అన్న సాయిలును మెడపై నరుకగా సాయిలు అక్కడికక్కడే మరణించినాడు. వెంటనే మల్లాపూర్ పోలీసులకు సమాచారం రాగా మెట్పల్లి డిఎస్పి ఉమామహేశ్వర్ మరియు మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డి మరియు మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి మృతుని పరిశీలించి చూడగా మృతుడు తలకు మెడ పూర్తిగా తెగి మరణించి ఉన్నాడు మృతున్ని శవ పరీక్ష కొరకు వెంటనే శవం పై సీఐ నిరంజన్ రెడ్డి శవపంచనామా జరిపి పంచుల సెక్షన్ సమక్షంలో ఫోటోలు తీయించి శవపరీక్ష కొరకై మెట్పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించినాడు ప్రస్తుతము నేరస్థుడైన పల్లపు చందు పరారీలో ఉన్నాడు అతనిని వెంటనే పట్టుకొని తదుపరి చర్యలు తీసుకొనబడును అని మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు

# కేశవులు గురుస్వామి చేతుల మీదుగా గురు పురస్కారం అందుకున్న బొబ్బిళ్ళ మురళి గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 20 మహా శాస్త్ర సేవా సంఘం మణికంఠ ఫంక్షన్ హాల్ ఉప్పల్ హైదరాబాదులో ఏర్పాటు చేసిన గురు పురస్కారం ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన బొబ్బిళ్ళ మురళి గౌడ్ గురు పురస్కారం కేరళ నుండి శ్రీ నాయర్ పొట్టి తంత్రి నరసింహ తండ్రి రాజు దేశ్ పాండే గురుస్వామి అఖిలభాతయ ప్రత్యక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు, కేశవులు గురుస్వామి చేతుల మీదుగా గురు పురస్కార అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు గురు స్వాములు మాట్లాడుతూ ఈ సంవత్సరం శబరిమల కేరళలో ఏర్పాట్ల గురించి ప్రతి సంవత్సరం శబరిమలకు వెళ్లే భక్తుల్లో 70% తెలుగు వాళ్లే ఉంటున్నారు. అక్కడ యాత్రికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు శబరిమల వారు భక్తులకు దర్శనం వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా శబరిమలకే దీక్ష చేసి వెళ్లే అయ్యప్ప భక్తులు స్వామి వారికి ప్రధానంగా నెయ్యాభిషేకం చేస్తాం కాబట్టి నాణ్యమైన నెయ్యిని ఇరుముడి టెంకాయలు నిప్పుకొని స్వామివారికి అభిషేకం జరిగే విధంగా తగు జాగ్రత్తలు భక్తులు తీసుకోవాలని గురుస్వాములు కోరారు. ఈ సంవత్సరం కూడా శబరిమలకు రద్దీ బాగా ఎక్కువ ఉంటుందని శబరిమలలో దేవాలయ కమిటీ వారు పెద్ద వయసు వారికి చిన్న పిల్లలకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసి ఘర్షణ సౌకర్యం ఏర్పాటు చేయాలని గురుస్వాములు కోరారు. ఈ సందర్భంగా మురళీ గురుస్వామి మాట్లాడుతూ గురు పురస్కారం



తీసుకున్న నాకు మరింత బాధ్యతగా పెరిగిందని సందర్భంగా నాకు ఈ గురు పురస్కారం ఇచ్చినటువంటి మహాశాస్త్ర ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహా శాస్త్ర సేవా సంఘం ట్రస్ట్ చైర్మన్ సూదగాని రాజు, ట్రస్ట్ సభ్యులు గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు..

# అ'పూర్వ' సమ్మేళనం...వెల్లివిరిసిన ఆనందం

**ఘనంగా ఎల్లకొండ 2001-02 టెన్త్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం.**

**విద్యార్థుల ఉన్నతే గురువులకు ఆనందం.**

**పూర్వ విద్యార్థులకు సూచించిన ఆనాటి ఉపాధ్యాయులు.**

నవాబ్ పెట్ అక్టోబర్ 20 (వార్త మిర్రర్):-ఎక్కడో పుట్టి..ఎక్కడో పెరిగి చిన్ననాటి నుండి ఒకే విద్య సంస్థలో చదివిన పూర్వ విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత ఆత్మీయ వేదికపై కలుసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం త్రిపుర రిసార్ట్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎల్లకొండ ఉన్నత పాఠశాలలో 2001-02 జ్ఞాపకాలను అప్పటి టెన్త్ క్లాస్‌లో వీరు చేసిన అల్లరి చేష్టలను,ఉపాధ్యాయులతో కలసి, అప్పటి ఆట, పాటలను వారు గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాలతో గడిపారు. ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకరితో ఒకరు చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు ఆలింగనం చేసుకుంటూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు మేళ, తాళాలు,చప్పుళ్లతో సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించి ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ వేదిక పైకి పిలిచి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడు



తూప్రస్తుత సమాజంలో నైతిక విలువలు,సమాజ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. తమ పిల్లల చదువుపై ఒత్తిడీ చేపట్టవద్దని అభిప్రాయం మేరకే ముందుకు సాగితే విజయం తథ్యమని చెప్పారు. వివిధ స్థాయిల్లో అందరూ పనిచేస్తున్నప్పటికీ 22 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకోవడం శుభపరిణామం అని అన్నారు. విద్యార్థులందరూ ఒక చారి టీని ఏర్పాటు చేసు కొని సమాజసేవగా సహాయం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయిని ఉపాధ్యాయులు రమణకుమారి, అంజయ్య, హిమామ్ ,రామ కృష్ణారెడ్డి, రాజు,ప్రతాప్, మనోహర్,బాల కుమార్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్,,ఆనాటి పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ సింగరేణి కార్మికుని మృతి



మందమర్రి అక్టోబర్ 20: వార్త మిర్రర్ ప్రతినిధి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సింగరేణి కార్మికుడు మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పాత బస్టాండ్ రాజీవ్ నగర్ ప్రాంతానికి చెందిన నాగుల సంతోష్(24 ) గత గురువారం రోజున శ్రీరాంపూర్ ఏరియా లోని ఆర్కే7 గనిలో మొదటి షిఫ్ట్ విధులకు హాజరయ్యేందుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా రామకృష్ణాపూర్ ఫ్లైఓవర్ పైన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడు శ్రీరాంపూర్ ఏరియా లోని ఆర్కే 7 గనిలో బదిలీ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్నారు. కారుణ్య నియామకం కింద ఇటీవల విధుల్లో చేరిన తమ కుమారుడు వృద్ధాప్యంలో తమకు అండగా ఉంటారనుకుంటే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వృద్ధ తల్లిదండ్రులు రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఈ మేరకు రామకృష్ణాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




# మాలల పాదయాత్రను జయప్రదం చేయండి

మందమర్రి అక్టోబర్ 20: వార్త మిర్రర్ ప్రతినిధి జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ అక్టోబర్ 25న భద్రాచలం నుండి ప్రారంభమయ్యే మన మాలల పాదయాత్రను జయప్రదం చేయాలని జాతీయ మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంఛార్జ్ బైరి రమేష్, జిల్లా అధ్యక్షుడు గజెల్లి లక్ష్మణ్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం వద్ద పాదయాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతీయ మాల మహానాడు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, నాయకులు, కార్యకర్తలు ఈ పాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అఖిలపక్ష సమావేశానికి
# హాజరైన బిసి సంఘం నేత కొండిల్ల శ్రీనివాస్

మందమర్రి అక్టోబర్ 20: వార్త మిర్రర్ ప్రతినిధి హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలో సమగ్ర కులగణనకు మద్దతుగా ఆదివారం నిర్వహించిన అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షుడు ఊదారి చంద్రమోహన్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరు కాగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మని మంజరి, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, బీసీ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కుందారపు గణేష్ చారి, సాగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్, వివిధ రాజకీయ పార్టీల, కుల సంఘాల నాయకులు, నాయకులు పాల్గొన్నారు. ఈసమావేశంలో బీసీ కులగణనపై సలహాలు సూచనలు అందజేశారు.



# శ్రీరాంనగర్ బిటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

## - ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపిన గ్రామ ప్రజలు.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 20

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామం నుండి శ్రీ రామ్ నగర్ గ్రామానికి 1 కోటి 54 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుకు చొరవ చూపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపిన శ్రీరామ్ నగర్ గ్రామ నాయకులు ప్రజలు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంపల్లి రాజమౌళి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, నాయకులు తాళ్లపల్లి సత్యనారాయణ గౌడ్, శ్రీ రామ్ గౌడ్, చొప్పరి స్వామి, జాన్, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



# గీత పనివారల సంఘం
# 67వ వార్షికోత్సవం సందర్బంగా జెండా ఆవిష్కరణ

దేవరకొండ అక్టోబర్ 20 వార్త మిర్రర్ ::కల్లుగీత వృత్తిరక్షణ, వృత్తిదారుల హక్కుల సంక్షేమం కోసం ఏర్పాటైన గీత పనివారల సంఘం 67వ వార్షికోత్సవాల సందర్భంగా దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో గీత పనివారల సంఘం జెండా ఆవిష్కరించిన దేవరకొండ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు చింతపల్లి పుల్లయ్య. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు చింతపల్లి పుల్లయ్య,నియోజకవర్గ అధ్యక్షులు కుంభం జయరాములులి మాట్లాడుతూ వృత్తిరక్షణ, ఆధునీకరణ, ఉపాధి గ్యారెంటీ లక్ష్యంగా రాష్ట్ర వ్యాపితంగా గీత వృత్తిదారులు కార్య క్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 1957లో నాటి వరం గల్ జిల్లా లో ఏర్పడిన గీత పనివారల సంఘం నిర్వహించిన చారి త్రాత్మక ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా వేలం విధానం రద్దు చేయ బడి కల్లు గీత సహకార సంఘాలకు, టిఎఫల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు. చెట్లపై నుండి పడి మరణించిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, పెన్షన్, వన పెంపకానికి భూమి, కల్లు గీత వృత్తి ఆధునీకరణకు ప్రభుత్వాలతో పోరాడి సాధిం చుకున్నట్లు తెలిపారు. మద్య నిషేధం పేరుతో కల్లు గీత వృత్తి రద్దుకు కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో జరిగిన అన్ని కుట్రలను విచ్ఛిన్నం చేసి జాతీయ స్థాయిలో గీత పనివారల సంఘం అగ్రనాయకులు ధర్మ భిక్షం, ఎస్.కుమారన్ నేతృత్వంలో వృత్తిని రక్షించుకున్నామని, ఈ పోరాటంలో గీత పనివారల సంఘం ప్రముఖ పాత్ర వహించిందని ఆయన పేర్కొన్నారు. ఈ నూతన ప్రభుత్వం గీత వృత్తిదారులకు సేఫ్టీ పరికరాలను అందజేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ప్రధానంగా గీత వృత్తిదారుల వన పెంపకానికి పది ఎకరాల ప్రభుత్వ భూమి, కల్లు దుకాణాల ఏర్పాటుకు వెయ్యి గజాల స్థలం, అందుకు కావాల్సిన ఆర్థిక ప్రోత్సాహం, ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ పెంపుదల, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనొద్దీన్,గీత పనివారల సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు కాటం గోవర్ధన్,సహాయ కార్యదర్శి కుంభం సత్తయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు జెల్ల నారయ్య, ఎరుకలి పుల్లయ్య, పిరాటి అంజయ్య, నాయకులుపొలాగోని గణేష్,కుంభం లక్షయ్య, పిరాటి ఆంజనేయులు,ఎరుకలి సత్యనారాయణ, కుంభం సత్తయ్య, జూలూరి శ్రీనివాస్, కాటం వెంకటయ్య, మరుపాకుల సురేష్ తదితరులు ఉన్నారు.



# ఎఫ్ సి ఐ కోపరేటివ్
# సొసైటీ సొమ్ము కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
## హమాలి కోఆపరేటివ్ సొసైటీ డిమాండ్

మిర్యాలగూడ, అక్టోబర్ 20:-( వార్త మిర్రర్)నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎఫ్సిఐ కో-ఆపరేటివ్ సొసైటీలో హమాలి కార్మికుల సుమారు 3 కోట్ల రూపాయలను, 17 ఎకరాల భూమిని కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని శివ వెంకట సాయి గోదాం, ఎఫ్సిఐ గోదాం లేబర్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్టీయుసి) కార్యనిర్వాహక అధ్యక్షులు ధనావత్ చిన్న పాండు, ప్రధాన కార్యదర్శి డి.పాంచాలినాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద వారు విలేఖరులతో మాట్లాడుతూ కో-ఆపరేటివ్ సొసైటీ అధికారులతో యూనియన్ నాయకులు మాలవత్ లాలు, బిక్షానాయిక్ లు సొసైటీ అధికారులతో కుమ్మక్కై ఫోర్జరీ సంతకాలతో మూడు కోట్ల రూపాయలు 17 ఎకరాల భూమిని సభ్యులకు తెలియకుండా అమ్మే ఆరోపించారు. వారిపై చట్ట రీత్యా చర్య తీసుకొని హమాలీ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై గతంలో అనేకసార్లు జిల్లా కలెక్టర్కు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని కోరారు. ఇప్పటికైనా స్పందించి సమగ్ర విచారణ జరిపి కాజేసిన భూమి, డబ్బులను రికవరీ చేసి కార్మికులకు అందించి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు డి.బాలునాయక్, సభ్యులు పాండు, సేవా, చంద్రయ్య, జాను, బబ్లు, మహేశ్వరావు, వెంకటేశ్వర్లు, హేమ పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 20:( వార్త మిర్రర్ ) నారాయణపురం మండల కేంద్రంలోని మహమదాబాద్ గ్రామానికి చెందిన, రాపర్తి పరమేష్ 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం పరమేష్ కిఇవ్వడంజరిగింది, ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం సీనియర్ నాయకులు మునగల రమణారెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షులు సురేష్ యాదవ్ సీనియర్ నాయకులు దంటిక నరసింహ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు..

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు: ఎస్సై మాధవరెడ్డి



కల్వకుర్తి,అక్టోబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ఎల్లికల్ చౌరస్తా లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని విచారించగా సుద్ధకల్ గ్రామానికి చెందిన పుట్ట కృష్ణమూర్తి అని తెలియజేయడం జరిగిందని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ పై కేసు నమోదు చేయడం జరిగిందనికల్వకుర్తి కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంతటి వారైనా ఇసుక అక్రమ రవాణాని ఉపేక్షించేది లేదని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.




# వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో సన్మానం

కాప్రా,వార్త మిర్రర్,అక్టోబర్ 20:మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణస్వీకారం మహెూత్సవంలో అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్తా, కార్యనిర్వాక అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ గుప్త,ప్రధాన కార్యదర్శి బచ్చు నగేష్ గుప్తా,కోశాధికారి బల్లి శ్రీధర్ గుప్తా,మెంబర్షిప్ కమిటీ చైర్మన్ పెరుమల్ అనిల్ గుప్తా,యువజన విభాగం అధ్యక్షులు ఉడుత సంతోష్ గుప్తా,కీసర మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెజగం శ్రీనివాస్ గుప్తలను వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తరఫున శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి మిత్ర మండలి ప్రతినిధులు పెద్ది నాగరాజు గుప్త,రెబల్లి శ్రీనివాస్ గుప్తా,రామని తిరుమలేష్ గుప్తా,బెల్ది భగవాన్ గుప్తా,గంప కృష్ణ గుప్తా,సిద్దిపేట్ శ్రీనివాస్ గుప్తా,పెద్ది నవీన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# వైద్య శిబిర రోగులకు
# నాలుగు నెలల మందులను అందజేసిన ఏ ఈ అనుపమ

మిర్యాలగూడ, అక్టోబర్ 20:- (వార్త మిర్రర్) మూర్ఛ, పక్షవాతం, మధుమేహం, బిపి రోగులకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం జీవనజ్యోతి స్కూల్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఇటీవల నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టు సాధించిన సాలేంక అనుపమ శ్రీశైలం 4 నెలలకు సరిపడ మందులను రోగులకు అందజేశారు. సుమారు 250 మంది రోగులను ప్రముఖ వైద్యులు గోపాలం శివన్నారాయణ పరీక్షించి సలహాలు సూచనలతో మందులను అందించారు. నిర్వాహకులు పి. రమణరెడ్డి, కోల శ్రీనివాస్ లు మాట్లాడుతూ పేదల కోసం వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జన విజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, బక్కా శ్రీనివాసాచారి, మోర్తల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణరావు, నసీమా, మహిత, కోటానాయక్, హరి, ప్రకృతి, శ్యాంకుమార్, రామచంద్రయ్య, ఉస్మాన్ అలీలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

## సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



మందమర్రి అక్టోబర్ 20: వార్త మిర్రర్ ప్రతినిధి

సమాజంలో భాధ్యత గల పౌరులుగా జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, బాధ్యతగా వ్యవహరించాలని, అదే సమయంలో జర్నలిస్టులపై జరిగే దాడులను ఐక్యంగా ఎదుర్కొంటూ, హక్కుల కోసం జాగృతమై పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలోని పీఆర్టీయూ భవన్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సభ్యత్వ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ప్రత్యామ్నాయ యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూనే, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు తమ హక్కుల కోసం సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. నిరంతర అధ్యయనం, ప్రజా సమస్యలపై కథనాలు అందిస్తూ, సమాజంలో తమకంటూ స్థానం పొందాలని సూచించారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పదేళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయని, గత ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. జర్నలిస్టుల సమస్యలను ఇప్పటికే కొత్త ప్రభుత్వానికి విన్నవించామని, ప్రభుత్వం ఏర్పడి పది మాసాలు గడిచినా ఇంత వరకు పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, పెన్షన్ స్కీం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోరాటం తప్పదని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఇతర జర్నలిస్టు సంఘాలకు ప్రత్యామ్నాయం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం ఇదేనన్నారు. కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వంలో పదవులు పొంది, పాలకులకు తలొగ్గుతూ జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తున్నాయని, పదవులు, పైరవీల కోసం జర్నలిస్టులను పావులుగా వాడుకుంటున్నారని విమర్శించారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తిచేసి, హక్కుల సాధన కోసం పోరాటాలకు జర్నలిస్టులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఐఎఫ్డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ గుడిగ రఘు, కోశాధికారి ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్,బిక్షపతి, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తొట్ల మల్లేశ్ లు పాల్గొన్నారు.

# స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## -సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి రాజేందర్




మందమర్రి అక్టోబర్ 20: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి యాజమాన్యం గుర్తింపు కార్మిక సంఘంతో స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి,అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. ఆదివారం రామకృష్ణాపూర్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గెలిచిన సంఘంతో ఏరియా స్థాయిలో ప్రతినెల రెండవ మంగళవారం సమావేశాలు నిర్వహిస్తామని చెప్తున్న యాజమాన్యం ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించి పది నెలలు అవుతున్న చివరకు గుర్తింపు పత్రం ఇచ్చి నెల 10 రోజులు దాటిన ఒక సమావేశం నిర్వహించలేదని కనీసం గెలిచిన సంఘం కూడా స్ట్రక్చర్ సమావేశాల కొరకు ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. గుర్తింపు సంఘం సంఘం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు స్ట్రక్చర్ సమావేశాల వేదికగా యాజమాన్యంతో విధానపరమైన దీర్ఘ కాలిక అగ్రిమెంట్లు చేసుకోవాలని లేదంటే కార్మికుల నుండి వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని వారు సూచించారు.ఏరియాలో వైద్య సేవలు మెరుగుపరిచి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో పీడియాట్రిషన్ ను నియమించాలని, గర్భిణీ స్త్రీలు స్కానింగ్ కొరకు ప్రతినెల మంచిర్యాలకు వెల్తున్నందున ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్ మిషన్ ఏర్పాటుచేసి టెక్నీషియన్ను నియమించాలని, కేకే 1 డిస్పెన్సరీలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు పెంచి ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.కాసిపేట గనులకు వెళ్లే రోడ్డు వెంట వీధిలైట్లు వెంటనే ఏర్పాటు చేసి కార్మికుల ఇబ్బందులు తొలగించాలని కోరారు. యాజమాన్యం బదిలీ వర్కర్లనే పేరుతో పని చేసే వారిని చూడకుండా షిఫ్ట్ లలో వేయడం నచ్చిన వారిని జనరల్ షిఫ్టులో,డిప్యూటేషన్లో ఉంచడం వల్ల మిగతా కార్మికులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని, మండి పడ్డారు. గైర్హాజరీలను తగ్గించుకునేందుకు గని ఉన్నతాధికారులు గైర్హాజరు కార్మికులను గుర్తించి పూర్తిస్థాయి కౌన్సెలింగ్ నిర్వహించి డ్యూటీలకు వచ్చే విధంగా చూడాలని, గనులపై మస్టర్లు పడి బయట తిరిగే నాయకులతో ముందుగా పని చేయించాలని వారు హితవు పలికారు. చలి కాలం ప్రారంభం కావడంతో కార్మికులకు గరం కోట్లు ఇవ్వాలని అన్నారు. యాక్టింగ్ ప్రమోషన్లు సెప్టెంబర్లో ఇవ్వాల్సి ఉండగా ఆలస్యం అవుతున్నాయని దీనివల్ల ప్రమోషన్ పొందే వారు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదముందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. క్లరికల్ సిబ్బందికి కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, యూనిఫామ్ స్టిచ్చింగ్ రెట్లు ప్రస్తుత ధరల కనుగుణంగా పెంచి,కార్మికులందరికీ వాషింగ్ అలవెన్స్ ఇవ్వాలని, ఏరియా ఆసుపత్రి నుండి కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫరల్ చేసే సందర్భంలో ఆన్లైన్ విధానంతో రిఫరల్ చేయాలని,సహజ మరణాలకు గురవుతున్న గని కార్మికుల కుటుంబాలకు ఆర్థికంగా లబ్ది జరిగేలా ఒక ప్రత్యేక పాలసీని రూపొందించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారంపై గుర్తింపు సంఘం నిర్లక్ష్యం వహిస్తే ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు స్పష్టం చేశారు. యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నవీన్, ధనిశెట్టి.సురేష్ లింగాల.రమేష్ నాగరాజు,మనోజ్, అభిలాష్, కిరణ్ లు పాల్గొన్నారు.

# యువత మత్తుకు దూరంగా ఉండాలి

## డీఎస్పీ రాజశేఖర్ రాజు.



మిర్యాలగూడ , అక్టోబర్ 20:-( వార్త మిర్రర్)యువత మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మిర్యాలగూడ డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు అన్నారు. ఆదివారం జనయేత్రీ ఫౌండేషన్, మిర్యాలగూడ షి టీమ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని కైరేలి పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన డ్రగ్స్, ఆన్లైన్ బెట్టింగ్ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ముఖ్యంగా యువకులు తమ జీవితాలు బాగుపడాలన్నా నాశనం కావాలన్నా 9,10 తరగతులు ఒక మలుపు అన్నారు. విద్యార్థులు, యువత బుద్ధిగా చదువుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటే వారి జీవితం బాగుపడుతుందన్నారు. ప్రభుత్వం మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దని, మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత అన్నారు. యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం వల్ల దైనందిన విషయాలపై దృష్టి పెట్టకుండా క్రమేపీ ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారి, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం ప్రతీ ఒక్కరు గమనించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని, ఇప్పటి నుంచే తమ భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలని సూచించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు కష్టపడి చదవాలని, చెడు మార్గంలో వెళ్లొద్దని సూచించారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే ఎలాంటి వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా ట్రోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత తన జీవితాన్ని నాశనం చేసుకోకుండా చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు వ్యసనాలకు అలవాటు పడితే జీవితం నాశనమవ్వడమే కాకుండా వారి కుటుంబాలు తీవ్ర నష్టపోతాయని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి పయనంలో నడవాలని సూచించారు. సదస్సులో షీ టీం ఎస్ఐ నరేష్, ఏఎస్ఐ బిక్షం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కొర్ర కృష్ణకాంత్ నాయక్, వడ్త్య వెంకట్రామ్, ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు పల్లె కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి, తాజ్ బాబా, ఫౌండేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాజుల కృష్ణ, ఫౌండేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, కైరేలి పాఠశాల కరస్పాండెంట్ షేక్ అహ్మద్, డాక్టర్ బాలాజీ, అడ్వకేట్లు జాకీర్, శ్రీధర్ గౌడ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, వరంగల్ జిల్లా జనయేత్రి ఫౌండేషన్ అధ్యక్షులు రహీం ఖాన్, ఆరీఫుద్దీన్, యాదగిరి, షాహిద్, రఫీ, చరణ్, రాఘవ, అలీముద్దీన్, అమీర్ అలీ, రషీద్, సోహేల్ , హేమ్లు, అభినందన్, షేర్ హౌస్, లింగరాజు, విజయ్, సైదులు, ద్రోణాచారి, లక్ష్మణ్, మస్తాన్, అంజి పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల వ్యాఖ్యలకు నిరసనగా మిర్యాలగూడలో బిఆర్ఎస్ శ్రేణులు ర్యాలీ, దిష్టిబొమ్మ దగ్ధం



మిర్యాలగూడ, అక్టోబర్ 20:-( వార్త మిర్రర్) రైతు భరోసా డబ్బులు రైతులకు ఇచ్చేంతవరకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా లేనట్లే అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి నాయకులు, గులాబి శ్రేణులు, అభిమానులు, రైతులు ప్ల కార్డులు చేత బూని సాగర్ రోడ్డు, శకుంతల టాకీసు, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా రాజీవ్ చౌక్ నిరసన ర్యాలీ నిర్వహించి మానవహారం, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడుతూ మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలను ఏడిపిస్తుందన్నారు. రైతు భరోసా ఎకరానికి రూ.15,000 తక్షణమే చెల్లించాలని భాస్కర్ రావు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం రౌండ్ వద్ద సిఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్, ఎస్ఐ సుధీర్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధాన్ని అడ్డుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మోహిస్సిన్ అలీ, సీనియర్ నాయకులు నాగార్జునచారి, బాబయ్య, కరుణాకర్ రెడ్డి, హాతీరాంనాయక్, రవీందర్ నాయక్ వినోద్ నాయక్, టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షోయబ్, యువజన విభాగం పట్టణ ప్రధాన కార్యదర్శి సాదినేని శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి గయాస్, మాజీ వైస్ ఎంపీపీ సైదులు, ఫయాజ్, గులాబీ శ్రేణులు, అభిమానులు, రైతులు పాల్గొన్నారు.



# బీరయ్య గుడి నిర్మాణానికి విరాళం అందించిన బండి సదానందం

మందమర్రి అక్టోబర్ 20: వార్త మిర్రర్ ప్రతినిధి

జిల్లాలోని దండేపల్లి మండలం రంగంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీరయ్య ఆలయ నిర్మాణానికి పట్టణంలోని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్ తనవంతుగా 10116/రూ,, విరాళం అందించి ఉదారతను చాటుకున్నారు.దండేపల్లి మండల యాదవ సంఘ అధ్యక్షులు అల్లంల సత్తన్న యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం బండి సదానందం యాదవ్ ను ఆయన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా బీరయ్య గుడి నిర్మాణానికి సహాకరించాలని కోరగా వెంటనే స్పందించి గుడి నిర్మాణానికి ముందుకు రావడం అబిందనీయమని యాదవ సంఘం నాయకులు అన్నారు.అనంతరం యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ నిరంతరం యాదవులకు అండగా ఉంటానని వారి కష్ట సుఖాల్లో తోడుగా ఉండి వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు అల్లంల పవయ్య యాదవ్,అల్లంల మల్లేష్ యాదవ్,అల్లంల కుమార్ యాదవ్,అల్లంల సదానందం యాదవ్,అల్లంల చిన్న సత్తయ్య యాదవ్, అల్లంల మల్లేష్ యాదవ్, ముచ్చర్ల తిరుపతి యాదవ్, కొక్కెర్ల సురేష్ యాదవ్,ఎలక గణేష్ యాదవ్ లు పాల్గొన్నారు



# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి - ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, అక్టోబర్ 20(వార్త మిర్రర్):

యాదాద్రి భువనగిరి జిల్లాయాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి గ్రామంలో ఆదివారం ఐకెపి ఆధ్వర్యంలో.. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రైతులు పండించిన ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని. రైతులు కొనుగోలు కేంద్రంలోని ధాన్యం అమ్ముకోవాల న్నారు.దళారుల చేతిలో మోసపోవద్దని, సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని.ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, వైస్ చైర్మన్ మదర్ గౌడ్, డైరెక్టర్లు మాడోత్ విట్టల్ నాయక్, బాలరాజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బింగిలక్ష్మీపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిన్న హరినాథ్ రెడ్డి, సాదువల్లి మాజీ ఎంపీటీసీ ఎడ్ల రామ్ రెడ్డి, పన్నీరు వీరేశం మహిళా సంఘం అధ్యక్షురాలు మద్దె ఉమ, ఆత్కూరి మమత, ఉష, వి వోలు పి సరిత, బి వాగి, బి జ్యోతి, శోభ , సిసి స్వామి, సాగర్, రైతులు, మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీసీల ప్రకటనలో లంబాడి ప్రొఫెసర్లకు అన్యాయం.... గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 20.... రాష్ట్ర ప్రభుత్వం మొన్న ప్రకటించిన రెగ్యులర్ వీసీలలో లంబాడి ప్రొఫెసర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఓయూలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం కోసం లంబాడీలు ప్రముఖ పాత్ర పోషించారని అలాంటి పెద్ద సామాజిక వర్గం నుండి రెగ్యులర్ వీసీల ప్రకటనలో లంబాడి ప్రొఫెసర్లకు స్థానం ఇవ్వకపోవడం దురదృష్టమన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి మిగతా రెగ్యులర్ వీసీల ప్రకటనలో కచ్చితంగా లంబాడి ప్రొఫెసర్లకు న్యాయం చేసే విధంగా ప్రకటన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నట్లు శరత్ నాయక్ పేర్కొన్నారు.



# రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రేస్ ను వదిలేది లేదు

## - నిరసన తెలిపిన బిఆర్ఎస్ శ్రేణులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 20

వానకాలం ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతుభరోసా ఇవ్వమని ఎగవేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆదివారం రాయికల్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టిన బీఆర్ఎస్ శ్రేణులు..ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి అసెంబ్లీ ఎన్నికల్లో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ తీరుని ఎండగట్టాలని పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు %ఔ%ఇప్పుడు రైతు భరోసాలోనూ దగా చేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజా ప్రతినిధులను ప్రజలే నిలదీస్తారని హెచ్చరించారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని.. రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్, మండల మహిళ అధ్యక్షురాలు స్పందన, మాజీ ఏఎంసీ వైస్ ఛైర్మన్ బర్కం మల్లేష్, సమన్వయ కమిటి సభ్యులు కొండపల్కుల రత్నాకర్ రావు, కొల్లూరి వేణు, కంటే గంగారాం కౌన్సిలర్లు కాంతరావు, సాయి కుమార్, తురగ శ్రీధర్ రెడ్డి, మహేష్ గౌడ్, మహేందర్, శ్రీరాముల సత్యనారాయణ, అల్లీపూర్ పాక్స్ ఛైర్మన్ రాజలింగం, మాజీ ఎంపీటీసీ లు మోర విజయలక్ష్మీ వెంకటేష్, మందుల శ్రీను, మాజీ సర్పంచ్ నీరటి శ్రీను, మండల ఉపాధ్యక్షులు అనుమల్ల మహేష్, నాయకులు, జాన గంగాధర్, సాగర్ రావు, పడాల సత్యం, ఎర్రవేణి తిరుపతి, సాయిరెడ్డి, నీలి రమేష్, రాంప్రసాద్, సుతారి తిరుపతి, వెంకటేష్ నాయక్, ముదం శ్రీను, జలపతిరెడ్డి, నరేష్, మహేష్, సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.



## ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో బాదం ప్రవీణ్ కు ఘన సన్మానం

ములుగు,అక్టోబర్20, వార్త మిర్రర్,

ఆత్మకూర్ మండలం గూడెపాడ్ లోని ఎన్ ఎస్ ఆర్ హెూటల్ లో ఆదివారం ములుగు జిల్లా ధర్మజాగరణ సమితి అధ్యక్షులు గంద్రకోట కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సభ్యులు ఇటీవల నూతనంగా ఎన్నికైన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం ములుగు లో శ్రమించే ధర్మజాగరణ సమితి అధ్యక్షులు కుమార్ తో పాటు సభ్యులు సన్మానం చేయటం సంతోషం గా ఉందని అన్నారు. అలాగే తనపై నమ్మకం తో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గా అవకాశం కల్పించిన నాతోటి రైస్ మిల్లర్స్ కి సైతం ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ధర్మ జాగరణ సమితి సభ్యులు డాక్టర్ సుతారి సతీష్ కుమార్ వాంకుడోత్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి

### - 39 వ వార్డు అన్న ప్రసాద వితరణలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం వార్త మిర్రర్ శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా 39వార్డు చిలకపేట, లక్ష్మీ టాకీస్ యువకులు, మహిళలు ఏర్పాటు చేసిన మహా అన్నదానంలో మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలన్నారు. భగవంతునికి భక్తులకి సేవ చేయడం ఆత్మసంతృప్తినిస్తుందన్నారు. నిర్వాహకులు శ్రీ దుర్గా అమ్మవారికి నవరాత్రులు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు. వారికి తన వంతు సాయంగా ఈ అన్నదానానికి రూ.15,000లు విరాళం అందజేశామని చెప్పారు. శ్రీ దుర్గా దేవి అమ్మవారి కరుణాకటాక్షంతో ప్రజలందరికీ చేసే ప్రతి పనిలో విజయం సిద్ధించాలని ఆకాంక్షించారు. దక్షిణ నియోజకవర్గ ప్రజలకు కష్టాల నుండి గట్టెక్కాలని కోరారు. ఆంధ్రప్రదేశ్కు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలని, మళ్లీ రామరాజ్యం అమ్మవారి కృపతో వస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు ముజీబ్ ఖాన్ మరియు కమిటీ సభ్యులు ఆదినారాయణ, ఆదిలక్ష్మి రాజేష్ , ధనరాజు, అప్పలరాజు, గంగిరి నూకరాజు, వైసిపి నాయకులు గనగళ్ల రామరాజు, ఆకుల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం

## రైతాంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలన్నీ నెరవేర్చాలి

### - అనాజపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాత్క అశోక్ డిమాండ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు బిఆర్ఎస్ నాయకులు బాత్క అశోక్ రైతులకు ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి, రుణమాఫీ చేయకుండా,వరికి బోనస్ ఇవ్వకుండా, తెలంగాణ సబ్బండ సమాజానికి ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈరోజు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు నిర్వహిస్తున్నారని తెలిపారు తెలంగాణలో ప్రతిపక్షంలో ఉండి కెసిఆర్ ప్రభుత్వం పైన దుమ్మెత్తి పోసిన రేవంత్ రెడ్డి ఈరోజు ప్రజలందరినీ మోసం చేసి మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ఇస్తానన్న ఆరు గ్యారెంటీలు ఇవ్వకుండా రైతులను మరియు తెలంగాణ సమాజాన్ని మోసం చేసి అరాచక పాలన సాగిస్తున్న రేవంత్ సర్కారుకి రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు అనాజిపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్కఅశోక్



## నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., గారి ఆదేశాలతో

## నగర పరిధిలో గల బార్/పబ్ లలో యెటువంటి అసాంఘిక చర్యలకూ

## తావు లేకుండా విస్తృత తనిఖీలు నిర్వహించిన నగర పోలీసులు.

విశాఖపట్నం వార్త మిర్రర గత రాత్రి శనివారం నాడు 08:00 నుండి 11:00 గంటల మధ్య 04 బార్/పబ్ లలో చేపట్టిన ఈ తనిఖీలలో ప్రధానముగా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు జారీ చేసిన లైసెన్స్, ఫుడ్ లైసెన్సు, ఫైర్ %చీూజ%, ట్రేడ్ లైసెన్స్, పార్కింగ్ ప్రదేశం, 18 సంవత్సరాల లోపు వారు విధులలో ఎవరైనా ఉన్నదీ/లేనిదీ, సీసీటీవీకెమెరాలు ఉన్నవీ/లేనివీ , సీసీటీవీ కెమెరాల డేటా ఫుటేజ్ 15 నుండి 30 రోజులు భద్రపరుస్తున్నది/లేనిదీ, అక్రమ మద్యం ఉన్నదీ/లేనిదీ , ప్రత్యేక వంట గది ఉన్నదీ/లేనిదీ, వాణిజ్య సిలిండర్ ఉన్నదీ/లేనిదీ, లైసెన్సు ధరలకు మద్యం అమ్ముతున్నది/ లేనిదీ, ఇతర అసాంఘిక కార్యకలాపాలైన వ్యభిచారం, జూదం, డ్రగ్ సరఫరా వంటి వాటిపై సమగ్ర తనిఖీలు నిర్వహించడం జరిగినది 01 బార్/పబ్ నకు ఫైర్ ఫైర్ ఎక్విప్మెంట్ లేదు. 01 బార్/పబ్ నకు ఫైర్ ఫైర్ ఎక్విప్మెంట్ లేదు మరియు పార్కింగ్ ప్రదేశం లేదు. స్పష్టమైన నిబంధనలను పాటించని బార్/పబ్ లకు నోటీసులు ఇవ్వడంతో పాటుగా ఆయా శాఖల సంబంధిత అధికారులకు సదరు నిబంధనలకు పాటించకుండా నిర్వహిస్తున్న బార్/పబ్ లపై తదుపరి చర్యలు నిమిత్తం నివేదిక ఇవ్వడం జరిగినది.నగరంలో బార్/పబ్ లపై ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుంది కావునా నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించిన లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని, బార్/పబ్ ల నిర్వాహకులకు, ప్రజలకు నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., గారు తెలియజేస్తూ ప్రజలు అందరూ తాను ఇచ్చిన 7995095799 నంబరును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగినది.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం

దేవరకొండ అక్టోబర్ 20 వార్త మిర్రర్ :రైతులకు ఇవ్వాల్సిన ఈ వర్షాకాలం రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద రాస్తారోకో, ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది అని వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది అని వారు అన్నారు.లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టి రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగింది అని ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు అని ఎద్దేవా చేశారు.చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు అని సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు మిమ్మల్ని వదిలిపెట్టరు అని వారు అన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు వారి ఉసురు తప్పదు అని రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు చేస్తున్నారని వారు అన్నారు. పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేస్తున్నారని,దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారు అని వారు అన్నారు.రుణమాఫీ మోసం చాలదన్నట్లు రైతు భరోసాలోనూ దగానే అని ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే అని లేదంటే ఎక్కడికక్కడ ప్రజాప్రతినిధులను ప్రజలే నిలదీస్తారు అని వారు



తెలియజేశారు.రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు రమావత్ నర్సింహ,జనీబాబా,బాబా,ఆఫ్రోజ్,పల్లా లోహిత్ రెడ్డి,నల్లగసు సత్యనారాయణ,సూరి,యువజన విభాగం మండల,పట్టణ అధ్యక్షులు జెల్ల రేణు,పొట్ట మధు,బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్,జమిర్ బాబా,మాడం రాములు,దూడ బావోజీ, జూలూరు రమేష్ గౌడ్,సభవత్ నరహరి,గుండాల వెంకట్,అడరపు హరికృష్ణ జానీ, పగిడిమర్రి సతీష్, నేనావత్ కళ్యాణ్ ,మల్లేష్ నాయక్, కొమ్ము ఉదయ్,లెండల లక్ష్మీకాంత్, వెంకటేష్, శ్రీను, రవి,మహేష్,శ్రీనివాస్,మల్లేష్,ప్రవీణ్,తదితరులు ఉన్నారు.

# ఘనంగా అచీవర్స్ అకాడమీ మొదటి వార్షికోత్సవం వేడుకలు

### సైనిక్ స్కూల్ నవోదయ పాఠశాలలో సీట్లు సాధించిన అకాడమీ విద్యార్థులు

### విద్యార్థులను తల్లిదండ్రులను అభినందించిన ఎల్ఐసి ఎస్ బి ఎం




దేవరకొండ అక్టోబర్ 20 వార్త మిర్రర్ :విద్యార్థుల ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలంటే చిన్ననాటి నుండి తల్లిదండ్రులు వారి నైపుణ్యాన్ని గుర్తించాలని దేవరకొండ ఎల్ఐసి ఎస్బిఎం ఎస్. రాము చౌహన్ అన్నారు. దేవరకొండ పట్టణంలో అచీవర్స్ కోచింగ్ అకాడమీ మొదటి వార్షికోత్సవన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎల్ఐసి ఎస్ బి ఎం ఎస్ రాము చౌహన్, విశిష్ట అతిథులుగా సీనియర్ న్యాయవాది, దేవరకొండ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గాజుల ఆంజనేయులు, దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు పట్టణ పదో వార్డు కౌన్సిలర్ మూడవ జయప్రకాష్ నారాయణ లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అచీవర్స్ కోచింగ్ అకాడమీ చైర్మన్ శిరందాసు మౌనిక ను ముఖ్యఅతిథిగా హాజరైన వారు ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన రాము చౌహన్ మాట్లాడుతూ అకాడ మీ ప్రారంభించినమొదటి సంవత్సరంలోనే విద్యార్థులను సైనిక్ స్కూల్ నవోదయ లలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంలో వారి అధ్యాపక బృందం ఎంతో కృషి చేశారని వారు అన్నారు. అకాడమీలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థుల్లోని నైపుణ్యతను వెలికి తీసేందుకు ఇలాంటి అకాడమీలు ఎంతో దోహదపడతాయని వార న్నారు.విద్యార్థులు చిన్నతనం నుండే వారిలోని మేధాశక్తి పెంపొందించేందుకు తల్లిదండ్రులు వారికి పూర్తి స్థాయిలో చదువుపై ఆసక్తి పెంపొందించేలా విద్యార్థుల తల్లిదండ్రులు మరింత చొరవ తీసుకోవాలని చిన్నతనం నుండి జాతీయస్థాయి పాఠశాలలో చదువుకునే విధంగా విద్యార్థులను తల్లిదండ్రులు ఆసక్తి చూపించాలని వారు కోరారు. ఈ అకాడమీలో కోచింగ్ తీసుకున్న విద్యార్థులు వారి రాబోవు జీవితాల్లో మరింత ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు. అనంతరం చైర్మన్ శిరందాసు మౌనిక మాట్లాడుతూ ఒకరిద్దరితో మొదలైన ఈ ప్రయాణం గడిచిన కొంతకాలంలోనే జాతీయస్థాయిలో విద్యార్థులు సీట్లు సాధించడం అచీవర్స్ అకాడమీకి ఎంతో గర్వకారణం అని ఆమె కొనియాడారు. విద్యార్థుల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో అచివర్స్ అకాడమీ ఆదరించారని వారి ఆశీస్సులతోనే విద్యార్థులు మరింత ముందుకెళ్లే విధంగా వారికి అచీవర్స్ అకాడమీ ముందుంటుందని ఆమె తెలియజేశారు. రాబోవు రోజులలో అచీవర్స్ అకాడమీ త్వరలోనే 4,5, 8 తరగతుల ఐఐటి ఫౌండేషన్ తో పాటు విద్యార్థులకు షార్ట్ టర్మ్ కోచింగ్ ప్రారంభిస్తామని చైర్మన్ మౌనిక తెలియజేశారు. దేవరకొండ డివిజన్ స్థాయి గ్రామస్థాయి విద్యార్థిని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారిని అకాడమీ అధ్యాపక బృందం వారిని శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు న్యాయవాది వనం జగదీశ్వర్,శిరందాసు శ్రీనివాస్ మేనేజ్మెంట్ జంపాల వరుణ్ కుమార్, కే లక్ష్మీకాంత్ అధ్యాపక బృందం పేర్ల శేఖర్ సరిత అనిత విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఓయూ నూతన వైస్ చాన్సలర్ ప్రొ. మొలుగారం కుమార్

## కి శుభాకాంక్షలు తెలిపిన మాదిగ విద్యార్థి సమైక్య

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 20 ....107 ఏండ్ల చరిత్ర గల ఉస్మానియా యూనివర్సిటీకి మాదిగ సామాజిక వర్గం నుండి వైస్ చాన్సలర్ గా ప్రొఫెసర్ ఎం. కుమార్ నియమితులవడం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పదవి బాధ్యతలు స్వీకరించిన వైస్ చాన్సలర్ మోలుగారం కుమార్ ని ఉస్మానియా యూనివర్సిటీలోనీ వారి ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి వారికి పూలబోకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.అకడమిక్ పరంగా, అడ్మినిస్ట్రేటివ్ పరంగానూ అద్భుతమైన నైపుణ్యం కలిగిన మాదిగ ప్రొఫెసర్లకు ఉన్నత పదవులు లభించడం పట్ల మాదిగలు మరియు ఉప కులాల హర్షం వ్యక్తం చేస్తున్నాము. కాబట్టిత్వరలో ఉస్మానియా యూనివర్సిటీ లో అభినందన సన్మాన సభ ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా నియమితులైన ఉస్మానియా యూనివర్సిటీవీసీ తోపాటు రాష్ట్రంలో ఉన్నత పదవిలో నియమితులైన మాదిగ ప్రొఫెసర్ల కు అభినందన సన్మాన సభను త్వరలో ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహిస్తామని అన్నారు.ఇప్పుడు చేపట్టిన పదవులను కూడా సమర్థవంతంగా నిర్వర్తించి ఉత్తమ పరిపాలన అందించి చరిత్రలో ఉత్తమ పరిపాలకులుగా పేరు సంపాదించుకోవాలని జాతి ఆకాంక్షిస్తు%శీ%దన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకట్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందు, ఓయు అధ్యక్షులు ఎల్ నాగరాజు,రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సాని రమేష్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడిల్లి తిరుమలేష్, ఓయు ప్రధాన కార్యదర్శి రఘు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా ఇవ్వాలని ధర్నా

వార్త మిర్రర్ మల్లాపూర్ అక్టోబర్ 20 :

మల్లాపూర్ మండల కేంద్రంలో భారత్ మాత వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన మండల బీఆర్ఎస్ శ్రేణులు ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన ప్రభుత్వం తీరుని ఎండగట్టాలని . రైతులను ప్రభుత్వం దగా చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు ఇప్పుడు రైతు భరోసాలోనూ దగా చేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ప్రజలే నిలదీస్తారని హెచ్చరించారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని.. రైతు భరోసా ఇచ్చే వరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట శ్రు, మాజీ ఎంపీపీ కటిపెల్లిఆదిరెడ్డి, కొమ్ముల జీవన్,ముద్దం శరత్, బండి లింగస్వామి,దానరేకుల సంతోష్ యాదవ్, బైరి రవి, మ్యకల సతీష్,ఇర్రి జైపాల్,డీలర్ మల్లయ్య, తోట్ల భూమన్న, బైరి రాకేష్, గొర్రె రమేష్, బుమేశ్ , తొట్ల మహేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మిలో ఇస్తానన్న

## తులం బంగారం ఎప్పుడు ఇస్తారో చెప్పాలి

### - కార్తీక మాసం పెండ్లి లో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందజేయాలి: డా, ర్యాకల శ్రీనివాస్ డిమాండ్



భువనగిరి వార్త మిర్రర్ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ఎన్నికల హామీల్లో కళ్యాణ లక్ష్మి, లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఎన్నికలు తెలంగాణ ప్రజల తలరాతలు మార్చే ఎన్నికలన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని, రాష్ట్ర ప్రజలను పట్టించుకోరన్నారు. హామీల అమలు కోసం కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన బాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయని ఎద్దేవా చేశారు. దేవుళ్ల మీద ఒట్లు వేసి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ వచ్చాక ధరలు పెరిగాయన్నారు. కేసీఆర్ ఇచ్చిన పథకాలకు ఎగనామం పెడుతూ పాలన చేస్తున్నారని అన్నారు, కాంగ్రెస్ వచ్చాక పథకాలన్నీ గోవిందా అయ్యాయని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కూడా గోవిందా అవుతుందని ఎద్దేవా చేశారు. ఇంతవరకు రైతు రుణమాఫీ చెయ్యలేదన్నారు. తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష అని చెప్పారు. కాంగ్రెస్ వచ్చాకే కష్టాలు మొదలయ్యాయన్నారు. కరెంటు, సాగునీళ్లు బంద్ అయ్యాయన్నారు. రాష్ట్రానికి బీజేపీ ఒక్క మెడికల్ కాలేజీ అయిన ఇచ్చిందా అని నిలదీశారు. హైదరాబాద్ను ఉమ్మడి రాజధాని చేయడానికి చంద్రబాబు లాంటి వాళ్లు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. వాళ్ల ఆటలు సాగకూడదంటే బీఆర్ఎస్ను మళ్లీ గెలిపించుకోవాలని తెలిపారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



## ప్రధాన మంత్రి జన్

## ఆరోగ్య యోజన విలీనానికి ఆమోదం

దేశంలోని ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన అనేది ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం. ఈ పథకం కింద దేశంలోని 120 మిలియన్ల పేద కుటుంబాలు వైద్య సేవలు పొందుతున్నాయి. ఈ పథకం కింద ఏటా రూ.5 లక్షల ఆరోగ్య బీమా అందజేస్తారు..ఈఎస్ఐపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్థికంగా బలహీనంగా ఉన్న ఉద్యోగులు, వారి కుటుంబాలకు వైద్య సేవలను సులువుగా పొందేందుకు వీలుగా ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజనను ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ (%జుూ×%) పథకంతో విలీనానికి కేంద్రం ఆమోదించింది. ఉద్యోగుల స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ మెడికల్ బెనిఫిట్ కౌన్సిల్ %జుూ×% లబ్ధిదారులకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను అందించడానికి ఆయుష్మాన్ భారత్ పీఎం జన్ ఆరోగ్య యోజనతో ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్ను విలీనం చేయడానికి ఆమోదించింది. ఈఎస్ఐ పథకాన్ని ఇప్పుడు ఆయుష్మాన్ భారత్ పథకంలో విలీనం చేసినట్లు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో రెండు పథకాల లబ్ధిదారులు లబ్ధి పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్ణయం తర్వాత ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద పథకం లబ్ధిదారులకు కూడా వైద్య చికిత్స లభిస్తుంది. ఆసుపత్రిలో చేరిన సందర్భంలో ఇది ప్రత్యేకంగా వర్తిస్తుంది. దేశంలోని ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన అనేది ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం. ఈ పథకం కింద దేశంలోని 120 మిలియన్ల పేద కుటుంబాలు వైద్య సేవలు పొందుతున్నాయి. ఈ పథకం కింద ఏటా రూ.5 లక్షల ఆరోగ్య బీమా అందజేస్తారు.